క్లుప్తంగా

కలెక్టర్‌కు ఫిర్యాదు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతికి గ్రామానికి చెందిన జి.మధుసూదన్ ఫిర్యాదు చేశారు. ఎస్‌డీఎఫ్ కింద బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరైందని, గ్రామ కంఠం స్థలం ఉన్నప్పటికీ గౌడ కులస్తులకు సంబంధించిన ప్లాట్‌లో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి నిర్ణయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సంతకాల సేకరణ


సంతకాలు సేకరిస్తున్న బీఎస్పీ నాయకులు

మోటకొండూర్ : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సంతకాల సేకరణ చేసి బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో గంధమల్ల లింగస్వామి, ఉపేందర్, కొమ్ము ప్రకాష్, గంధమల్ల నరేష్, యాదగిరి, రాంపల్లి కిషన్, ముస్త్యాల యాదగిరి ఉన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

వలిగొండ : భీమలింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే పనులను శుక్రవారం స్థానిక రైతులు ప్రారంభించారు. గుర్రపు డెక్క తొలగించేందుకు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోలిపురం సాగర్ రెడ్డి, కీసరి రాంరెడ్డి, పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, గరిసె నర్సమ్మ, బోడపట్ల జాన్ రెడ్డి, ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి, సామ రాంరెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కలిసిన నాయకులు

మోత్కూరు : ఇటీవల మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర రెడ్డిని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పట్టణ శాఖ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, నర్సింహ, కోల శ్రీను, ఉయ్యాల అంజయ్య, బందెల రవి, కొండా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ చానల్ పరిశీలన

మోటకొండూర్: మోటకొండూర్ పెద్ద చెరువుకు వచ్చే కట్టు కాలువ ఫీడర్ చానెల్‌ను మట్టితో నింపి కొందరు వ్యక్తులు చదును చేస్తున్నారని గ్రామ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఈ ప్రసాద్ శుక్రవారం కాల్వను పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాల్ద లింగం, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మన బస్తీ, మన బడి కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని రాయిగిరి పాఠశాలల ఆవరణలో చేపట్టిన మరమ్మతు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, నాయిని అరుణపూర్ణచందర్, వెంకటేష్, రంగయ్య, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

ఆలేరు : ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కైలాసం సంధ్యా,లక్ష్మి, పూలమ్మ, జహంగీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శరద్ యాదవ్‌కు నివాళి

మోత్కూరు : కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ మృతికి సంతాపంగా మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాప క అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శ రద్‌యాదవ్ మృతి బీసీలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, నిలిగొండ మత్స్యగిరి, సురిగల్ల రామచంద్రు, బోళ్ల హన్మంతు, భాస్కర్, ఆళ్ల యాదయ్య, మాశెట్టి లక్ష్మీనారాయణ, నర్సింహ, ఎల్లయ్య, పండుగ మల్లేష్, ముత్తయ్య, అంజయ్య, లతీఫ్ పాల్గొన్నారు.

రాహుల్‌కు నివాళి..

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు కేశబోయిన రాహుల్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం రాహుల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట నాయకులు జెల్ల వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, అక్రం, కోట సుధాకర్, రచ్చ రమేష్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, ముత్యాలు, వీరమల్లు పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక ముగ్గులు

భువనగిరి : ముగ్గులు సంప్రదాయానికి ప్రతీకలు అని జననీ ఫౌండేషన్ చైర్మన్ పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం ముగ్గులు, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారికి ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, శ్రీ పాల్, మహిళా మోర్చా నాయకులు వైజయంతి, కిషన్, వేణు మాదవ్, అనురాధ, సుమన్, నరేష్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భువనగిరి హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12నుంచి 14 సంవత్సరాలలోపు వారికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షుడు లావణ్య, కార్యదర్శి ఓవైస్ ఖాద్రీ, క్రీడాకారులు పాల్గొన్నారు.


భువనగిరి : జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గులపోటీలో పాల్గొన్న మహిళలు

ఫ్యూచర్ క్రాప్ కేర్ ఆధ్వర్యంలో..

మండలంలోని తుక్కాపురంలో ఫ్యూచర్ క్రాప్ కేర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నోముల పద్మ, ఎంపీటీసీ రాసాల మల్లేష్, ఫ్యూచర్ క్రాప్ మేనేజర్ నాగరాజు, సభ్యులు శ్రీనివాస్, అనిల్ రాజు, కరుణాకర్, రాజు, మహిళలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

చౌటుప్పల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో శుక్రవారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడూరి శిరీష, దండ హిమబిందు, అవ్వారు రామేశ్వరి, బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు తదితరులు పాల్గొన్నారు.

కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో శుక్రవారం కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పతంగుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసరి యూత్ అధ్యక్షులు రేగు బాల్‌నర్సయ్య, కళ్లెపల్లి శ్రీశైలం, నర్సింగరావు, నాగయ్య, సయ్యద్, కిష్టయ్య, అనిల్, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఆలేరురూరల్ : సంక్రాంతి పడుగను పురష్కరించుకుని ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాకర్స్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాని జోసఫ్, కార్యదర్శి పూల శ్రావణ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, శ్రీనివాస్, దశరథ, సుభాష్, సంపత్ పాల్గొన్నారు.

బీబీనగర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని హారిక పాఠశాలలో సంక్రాతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముగ్గులు, భోగి మంటలు, బొమ్మలకొలువు, హరిదాసు తదితర కార్యక్రమాలను నిర్వహించారు.


భువనగిరి : బహుమతులు అందజేస్తున్న తుక్కాపురం సర్పంచ్ పద్మ


చౌటుప్పల్ : ముగ్గులు వేస్తున్న మహిళలు


ఆలేరురూరల్ : బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

పేదరిక నిర్మూలనే సీఎం కేసీఆర్ లక్ష్యం

రామన్నపేట : పేదరిక నిర్మూలనే సీఎం కేసీఆర్ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలానికి చెందిన 138మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించనట్లు తెలిపారు. టెండర్లు ప్రారంభం కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ కమ్మంపాటి శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, లక్ష్మీనర్సు, ధర్నె రాణి, సిద్దమ్మ, పద్మ, ప్రకాష్, సుజాత, జయలక్ష్మి, సంధ్య, మహేందర్‌రెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, కోళ్ల స్వామి, యాదయ్య, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు నర్సింహ, రమేష్, గోగు పద్మ, గాదె పారిజాత, పుష్పమ్మ, సతీష్, ఎండీ ఆమేర్ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

రామన్నపేట, ఇంద్రపాలనగరం గ్రామాలకు చెందిన వివిధపార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఈరపాక మల్లయ్యకు రూ. 15వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. పార్టీలో చేరిన వారిలో దండుగుల సమ్మయ్య, శివగల్ల స్వామి, నల్ల యాదయ్య, చిన్నపాక సురేష్, పుట్టల దానయ్య, చిన్నపాక విజయ్, నల్ల కిష్టయ్య, చినలచ్చి క్రిష్ణస్వామి, నరేష్, భిక్షమయ్య, మహేష్, ప్రవీన్, శివగల్ల నరేష్, నల్ల జనార్దన్, రాజారత్నం, నరేందర్, భాస్కర్, శంకర్, యాదయ్య, రామచంద్రం ఉన్నారు కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సాయి, విక్రం, జాడ సంతోష్, యాదయ్య, లింగస్వామి పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలి

ఆలేరురూరల్ : గీత వృత్తి రక్షణ కోసం గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలని గౌడ హక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో గౌడ కులస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులకు నీరా వేదామృతం ఏర్పాటు చేస్తుంటే కొందరు బ్రాహ్మణ కులస్తులు అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. తాళపత్ర గ్రంథాలు తాటికమ్మలు మీద రాసిన విషయాన్ని గుర్తు పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీస బాలరాజుగౌడ్, సుదగాని రాజయ్య, మధు, అరవింద్ రాజు, సత్యనారాయణ, లక్ష్మణ్, వీరస్వామి, ఉప్పలయ్య, భిక్షపతి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న గౌడ సంఘం నాయకులు

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

చౌటుప్పల్ : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఎస్ఐ అనిల్‌కుమార్, నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని జైకేసారం, నేలపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగం అంబాలుకేశవులు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మధుకృష్ణ, జహంగీర్, కృష్ణ, ప్రమోద్, వేణు, ప్రవీణ్, వెంకటేశం, శివకుమార్, అనిల్‌కుమార్, సాయి, సైదులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాటిమట్లలో మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ, వాలీబాల్ పోటీలను శుక్రవారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దండబోయిన మల్లేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, శ్రీనివాస్, నవీన్, రాజేష్, సోలిపురం లక్ష్మీనర్సింహారెడ్డి, యాదగిరి, ప్రవీణ్, గోవర్ధన్, నరేందర్, సైదులు, ముత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.


మోత్కూరు : క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

ముగిసిన క్రీడోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లిలో వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు శుక్రవారం ముగిశాయి. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సోమిరెడ్డి బహుమతులు అందజేశారు.

పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


మోత్కూరు : హోమంలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, అభిషేకం, హోమాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పారునంది లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మత్స్య పారిశ్రామిక సొసైటీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మత్స్య సొసైటీ, ఆలయ కమిటీ అధ్యక్షులు మన్నె భీమయ్య, ఆరె శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సోమయ్య, కమిటీ ఉపాధ్యక్షుడు కాశమనేని చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మన్నె వెంకటేష్, సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి, డైరెక్టర్ కనుకు రాజు, ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి బుంగపట్ల శ్రీహరి, ప్రచార కార్యదర్శి గుండు నర్సయ్య, ప్రతినిధులు జనార్దన్, వీరేష్, సత్యనారాయణ, జగన్నాథం, వెంకన్న, అంజయ్య, యాకు, పక్కీర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం


యోగా శిక్షకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

భువనగిరి : యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని సర్పంచ్ నానం పద్మ అన్నారు. మండలంలోని బండసోమారంలో శుక్రవారం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యోగా శిక్షకులను సన్మానించారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు ఉప్పుల రవి, భాస్కర్‌రావు, శ్రీని వాస్, ఇస్తారి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభ

మోటకొండూర్: మోటకొండూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూమ్‌ల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పరిమళాదేవి మాట్లాడుతూ పాత గ్రామపంచాయతీకి సంబంధించి మొత్తం 204 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల ఇళ్ల వెళ్లి సర్వే చేసినట్లు తెలిపారు. అందులో 45మంది అర్హులను గుర్తించినట్లు పేర్కొన్నారు. తుది లబ్ధిదారుల వివరాలను వచ్చే గ్రామ సభలో ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, సర్పంచ్ శ్రీలత, మారబోయిన సిద్దులు, సురేష్, కిషన్, శశికాంత్ తది తరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందడి

భువనగిరి : జిల్లా కేంద్రంలో శుక్రవారం సంక్రాంతి సందడి నెలకొంది. పట్టణంలోని రైతు బజార్, నల్లగొండ రోడ్డు, పాత బస్టాండ్ ఏరియాలో రేగుపండ్లు, పతంగుల కొనుగోళ్లతో దుకాణాలు, ప్రధాన రహదారి ఇరుప్రక్కల ఏర్పాటు చేసిన రంగుల విక్రయ కేంద్రాల వద్ద యువతులు, మహిళలు కిటకిటలాడారు. పండుగ సందర్భంగా భువనగిరి బస్టాండ్ ప్రయాణికులతో నిండి పోయింది. సకాలంలో బస్సులు రాకపోవడంతో బస్టాండ్ ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.


రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు


బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ


పతంగులు కొనుగోలు చేస్తున్న యువకులు

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్‌వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు కందాడి భూపాల్‌రెడ్డి, అందెల లింగంయాదవ్, తహసిల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మండల వైద్యాధికారి యాదగిరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


ఆత్మకూరు(ఎం) : గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ జన్నాయికోడె నగేష్

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

కంటి వెలుగును పక్బందీగా నిర్వహించాలి

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మహేశ్వరం హేమంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగుపై ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిరోష, ఎస్.అమరావతి పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై మోత్కూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని డాక్టర్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కంటి వెలుగు శిబిరం ఏ విధంగా ఉంటుందనే దానిపై సిబ్బందికి మాక్ డ్రిల్ నిర్వహించారు.

రసాయన కంపెనీలపై చర్యలకు తీర్మానం

- పోచంపల్లి మండల పరిషత్ సమావేశంలో నిర్ణయం

భూదాన్‌పోచంపల్లి : రసాయన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తీ ర్మానించారు. పరిశ్రమలు రసాయన వ్యర్థాలను ఇష్టానుసారంగా బయటకు వదులుతుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, నేల, నీరు కలుషితమం అవుతుందన్నారు. అలాగే మొక్కలు నాటడానికి స్థలం లేదని పీఆర్, ఆర్‌అండ్‌బీ అధికారులు సభ దృష్టికి తేగా సంబంధిత అధికారులు బృందాలుగా ఏర్పడి కబ్జాకు గురైన రోడ్లను గుర్తించాలని ఎంపీపీ వారికి సూచించారు. ఆయిల్‌పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఉద్యానవన అధికారిణి కవిత కోరారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీడీఓ బాలశంకర్, పీఏసీఎస్‌చైర్మన్లు భూపాల్‌రెడ్డి, అందెల లింగం యాదవ్, డిప్యూటీ తహసిల్దార్ మమత, ఏఓ ఏజాజ్ అలీఖాన్, ఏఈలు వెంకటేశం, హరీష్, విజయ్, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన భిక్షపతికి రూ. 60 వేలు, మాకోలు బాలకృష్ణలకు రూ. 44 వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం టీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మ, ఎంపీటీసీ రాసాల మల్లేశం, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ, రైతు కో ఆర్డినేటర్ పురుషోత్తం, వార్డు సభ్యులు జనగాం మహేష్, క్రాంతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ తాండ్ర అమరావతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిందం వరలక్ష్మీప్రకాష్, కుంచాల సుశీలఅంజిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.షర్ఫొద్దిన్, బీఆర్‌ఎస్ నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, ఎం.రాంమల్లు, కిష్టయ్య, ఎ.భిక్షం, రాజు పాల్గొన్నారు.


గుండాలలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట : మండల కేంద్రంలో భక్తమార్కండేయ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం అఖిలభారత పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ఉపాధ్యక్షుడు బొమ్మ లక్ష్మీనారాయణ, శ్రీనివాస పవర్‌లూమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని భక్తమార్కండేయ దేవాలయంలో ఈ నెల 24న ఉదయం నగరసంకీర్తన, జయంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బల్ల చంద్రమౌళి, బల్ల దామోదర్, బోగ జ్ఞానేందర్, చుంచు నారాయణ, రాజు, గణేష్, ఉపేందర్, చిరంజీవులు, బాలరాజు, శేఖర్, సత్యం, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలి

భువనగిరిటౌన్ : రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని ఆ గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం భువనగిరి వచ్చిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు రఘునాథపురం మండలం ఏర్పాటు చేసే విసయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టి నెలలు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆయనవెంట కార్యక్రమంలో ఆయా గ్రామాల అఖిల పక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో ప్రవీణ్‌కు గోల్డ్ మెడల్

వలిగొండ : ఇటీవల ఉత్తరప్రదేశ్ లోని మధురానగర్ లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మండలకేంద్రానికి చెందిన కట్ట ప్రవీన్ కుమార్ బంగారు పతకం సాధించాడు. శుక్రవారం స్థానిక శాసన సభ్యుడు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాద్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రవీణ్ ను శాలువాలతో సన్మానించారు. అనంతరం మండలకేంద్రం ఆవాస గ్రామం మల్లెపల్లికి చెందిన కొక్కల సబితకు మంజూరైన రూ.లక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఈతాప నరసింహ, బుగమట్ల సుధాకర్, పోలేపాక భిక్షపతి, దొంతరబోయిన నరేష్ ,పల్లెర్ల రామచంద్రు,శ్యామల వేణుగోపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ గౌడ్‌కు సన్మానం

యాదగిరిగుట్ట: తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా నియామకమైన ఆలేరు పట్టణానికి చెందిన బైరి మహేందర్‌గౌడ్‌ను శుక్రవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ కృష్ణంరాజుగౌడ్, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు అయిలి కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మొరిగాడి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పల్లె సంతోష్‌గౌడ్, వీరస్వామి గౌడ్, ఆరె ప్రశాంత్‌గౌడ్ పలుఉవరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకకు చెందిన కోలాట బృందం మహిళలకు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రూ. 25 వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి,కందుల మహేష్,సుక్క యాదయ్య,చెవ్వ బిక్షపతి, సుక్క స్వామి, కోలాట మహిళలు యాదమ్మ, అలివేలు, కమలమ్మ, పార్వతమ్మ, మమత, సంతోష, హేమలత పాల్గొన్నారు.

18న ఇంటర్వ్యూలు

రామన్నపేట : మైనార్టీ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 18న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, రేషన్‌కార్డు, ఆదార్‌కార్డ్, బ్యాంకు పాసుపుస్తకం తీసుకురావాలని సూచించారు.